
గూండ్లచెరువు వద్ద అధికారులను నిమజ్జన వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి


సాలూరలో కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


మోర్తాడ్: తిమ్మాపూర్‌లో లడ్డూను దక్కించుకున్న కుంట శివారెడ్డి


బాల్కొండ చెరువులో గణేశ్ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు

# ఘనంగా గణేశ్ నిమజ్జనం


ఆర్మూర్‌లో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు


బోధన్‌లో పూజలు చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్


డొంకేశ్వర్‌లో కర్ర గణపతికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి దంపతులు


ఆర్మూర్: గణనాథులతో చిన్నారులు


ఆలూర్‌లో గణనాథున్ని నిమజ్జనం చేస్తున్న భక్తులు


బోధన్‌లో గణేశ్ నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే


నందిపేట: ఉమ్మెడలో లడ్డూను దక్కించుకున్న గంగాధర్


బోధన్‌లో కొనసాగుతున్న గణేశ్ శోభాయాత్ర

బాల్కొండ/ మోర్తాడ్/ కమ్మర్‌పల్లి/ వేల్పూర్/ బోధన్/ బోధన్‌టౌన్/ బోధన్‌రూరల్/ రెంజల్/ నవీపేట్/ రుద్రూర్/ వర్ని/ ఆర్మూర్/ ఆర్మూర్‌టౌన్/ డొంకేశ్వర్/ పెర్కిట్/ మాక్లూర్/ నందిపేట్: బొజ్జ గణపయ్యా.. వెళ్లిరావయ్యా అంటూ ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల ప్రజలు శనివారం గణేశ్ విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. పలు చోట్ల శోభాయాత్రలో కోలాటం, నృత్యాలు చేశారు. బోధన్‌లో ఎమ్మెల్యే సుదర్శన్ శోభాయాత్రలో పాల్గొన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి సతీసమేతంగా డొంకేశ్వర్‌లోని సత్య(కర్ర) గణపతికి పూజలు చేశారు. సాయంత్రం గణపతి శోభాయాత్ర ఘనంగా జరిగింది. నవీపేట్ మండలంలోని యంచ గోదావరి నది బ్రిడ్జిపై కొనసాగుతున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు. మండపాల్లో నిర్వహించిన వేలంలో పలువురు లడ్డూలను దక్కించుకున్నారు. రుద్రూర్ సార్వజనిక్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో నాసిక్ కళాకారులు డోల్ భజన నిర్వహించారు.


బోధన్‌లో కొనసాగుతున్న గణేశ్ శోభాయాత్ర


పెర్కిట్‌లో..


యంచ గోదావరి నదిలో..


సాలూర మండల కేంద్రంలో..


రెంజల్‌లో సార్వజనిక్ మండలి ప్రతినిధులు


రుద్రూర్ సార్వజనిక్ మండలి ఆధ్వర్యంలో..


రుద్రూర్: డోల్ భజన నిర్వహిస్తున్న కళాకారులు


రుద్రూర్ శివపార్వతుల వేషధారణలో భక్తులు


ఆర్మూర్: గణేశ్ విగ్రహాలతో భక్తులు


నవీపేటలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


డొంకేశ్వర్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న సర్వసమాజ్ కమిటీ సభ్యులు


బోధన్‌లో డప్పులతో గణేశ్ ఊరేగింపు చేపడుతున్న భక్తులు

# గురువులకు ఘన సన్మానం


నందిపేటలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన అధికారులు


నందిపేటలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు


బాల్కొండలో ఎంఈవో, ఉపాధ్యాయులు


మెండోరాలో ఎంఈవో, ఉపాధ్యాయులు

నందిపేట్/ బాల్కొండ/ మోర్తాడ్/ పెర్కిట్/ వేల్పూర్/ రుద్రూర్: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలుచోట్ల ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సన్మానించారు. నందిపేట మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండలంలోని 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ సంతోష్, ఎంఈవో అవదూత గంగాధర్ సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా కార్యదర్శి కిషన్, భూషణ్, జీడి రమేశ్, గంగాధర్, శర్మ, ప్రసాద్, భోజారాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నందిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గంగుల చిన్నయ్య, లోకం నర్సయ్య, పిస్కనారాయణ, దారం భూమన్న, వి.సురేశ్, కిరణ్, మహిపాల్, గంగాధర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఉజ్వల పాఠశాలలో సమాజంలో ఉపాధ్యాయుని ప్రాత అనే అంశంపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ అరుణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఎంఈవోలు రాజేశ్వర్, జక్కుల రవికుమార్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మోర్తాడ్ మండలంలోని పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రమీలారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెర్కిట్‌లో 15 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీడీవో గంగాధర్, ఎంఈవో మేస నరేందర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు అశ్ఫాక్ అహ్మద్, కుంట శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వేల్పూర్ మండలం పడగల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. కోటగిరి, రుద్రూర్ మండల కేంద్రాల్లో మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానించారు. కార్యక్రమాల్లో మండల విద్యాశాఖ అధికారులు లోల శంకర్, కట్ట శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఆలూర్ మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు


వేల్పూర్: పడగల్ హైస్కూలులో..


మోర్తాడ్: పాలెంలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల డ్రాఫ్ట్ విడుదల

నిజామాబాద్ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలకు సంబంధించిన డ్రాఫ్ట్‌ను జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కృష్ణారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో 31 మండలాలు ఉండగా 31 జెడ్పీటీసీ స్థానాలు, 307 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. వీటికి సంబంధించిన 1563 డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ల జాబితాను ఆయా మండలాల కార్యాలయాల్లో ఉంచారు. జిల్లాలో పురుష ఓటర్లు 3,96,778, మహిళలు 4,54,621, ఇతరులు 18, మొత్తం 8,51,417 ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లపై ఏమైన అనుమానాలు ఉంటే ఈనెల పదిలోపు అభ్యంతరాలు తెలుపాలని వారు కోరారు. తుది జాబితా ఈనెల 10న జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేయనున్నారు.

**ఆర్మూర్ మండలంలో..**

పెర్కిట్: ఆర్మూర్ మండలంలో త్వరలో నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటరు జాబితాతో పాటు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పోలింగ్ బూత్‌ల జాబితాను ఎంపీడీవో శివాజీ శనివారం ప్రదర్శించారు. ఆర్మూర్ మండలంలో మొత్తం 30,816 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 14,161, మహిళలు 16,654 మంది ఉన్నారు. అలాగే 11 ఎంపీటీసీ స్థానాలు ఉండగా ఒక జెడ్పీటీసీ స్థానం ఉంది. ఓటర్లు సంఖ్యకు అనుగుణంగా మొత్తం మండలంలో 57 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలను కార్యాలయంలో నోటీస్ బోర్డుపై అతికించినట్లు ఎంపీడీవో తెలిపారు.

**నందిపేట్‌లో..**

నందిపేట్: స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా నందిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శించినట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. 9న అభ్యంతరాలను పరిష్కరించి 10న తుదిజాబితాను ప్రకటిస్తామన్నారు.

**మోర్తాడ్‌లో..**

మోర్తాడ్: ఏర్గట్లలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ స్థానాలకు సంబంధించిన ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్‌ల వివరాలను ప్రదర్శించారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఎవరికైనా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల విషయంలో అభ్యంతరం ఉంటే సోమవారం అభ్యర్థన పత్రాలను అందించాలని సూచించారు.

**వేల్పూర్‌లో..**

వేల్పూర్: వేల్పూర్ మండలంలోని జీపీ కార్యాలయాల్లో ఓటరు లిస్టులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో బాలకిషన్ పేర్కొన్నారు. ఎంపీవో సాయిలు, సిబ్బందితో కలిసి మండల గ్రామాల ఓటరు లిస్టులను ప్రదర్శనకు ఉంచారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే స్థానిక జీపీ, మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని సూచించారు.


నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న సిబ్బంది


ఏర్గట్లలో..

## క్లుప్తంగా

### విద్యార్థులు కష్టపడి చదవాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆర్మూర్ లయన్స్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు అన్నారు. ఆర్మూర్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ ఆధ్వర్యంలో శనివారం బాలుర పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస బుక్కులను అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ గ్రీన్ సభ్యులు శ్రీనివాస్, గోపికృష్ణ, రామకృష్ణ, చేపూర్ గణేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ తీగలపై మొక్కల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని 1300 ప్లాట్ల కాలనీలో విద్యుత్ తీగలకు, స్తంభానికి అల్లుకున్న తీగ మొక్కలను మున్సిపల్ అధికారు లు శనివారం స్పందించి సి బ్బందితో తొలగింపు చర్య లు చేపట్టారు. కాలనీలో విద్యుత్ తీగలకు తీగ మొక్కలు అల్లుకొని ప్రమాదకరంగా మారాయ ని ఈ నెల 5న సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన మున్సిపల్ అధికారులు సిబ్బందితో తీగ జాతి మొక్కలను తొలగింపు చర్యలు చేపట్టారు.

### శివాజీ విగ్రహం ఆవిష్కరణ



మాక్లూర్: మండలంలోని రాంచంద్రాపల్లిలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని గ్రామస్తులు శనివారం ఆవిష్కరించారు. విరాళాలతో గ్రామ నడిమధ్యలో శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### శిక్షణకు ఉపాధ్యాయుడి ఎంపిక

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ఈగ రామకృష్ణ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూర్ జిల్లా కుప్పం అగస్త్య ఇంటర్‌నేషనల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న 'మేక్ యువర్ ఓన్ ల్యాబోరేటరీ' శిక్షణకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాంప్రసాద్ శనివారం తెలిపారు. శిక్షణలో 80 ప్రయోగాలు చేయడం నేర్చుకుంటారని, తద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంట్రాక్టివ్ లెర్నింగ్ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విషయాలు నేర్చుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని వెల్లడించారు.

### బాల్కొండలో వైద్య శిబిరం



బాల్కొండ: మండల కేంద్రంలో శనివారం టీబీ వైద్య శిబిరం నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ స్రవంతి తెలిపారు. కార్యక్రమంలో టీబీ సూపర్‌వైజర్ సంతోష్, హెల్త్ సూపర్‌వైజర్ మేరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



బాల్కొండ/ మోర్తాడ్: మెండోరా మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి బీజేపీ నాయకులు శనివారం పాలాభిషేకం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారం కాకుండా ఉండేందుకు భారీగా పన్నులు తగ్గించారన్నారు. కార్యక్రమంలో నాయకులు నోముల సాయిరెడ్డి, ముత్యం, కృష్ణారెడ్డి, రాజేశ్వర్, పల్లె లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. మోర్తాడ్‌లో నాయకులు సంఘం అనిల్, పుప్పాల నరేశ్, శివానంద్ రెడ్డి, కస్ప లక్ష్మీనర్సయ్య, సబ్బని సంపత్, ప్రకాశ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షిప్తం

### మహిళా సాధికారత పై అవగాహన



బోధన్: మహిళా సాధికారత అంశాల పై అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టామని జిల్లా మహిళా సాధికార మిషన్ కో–ఆర్డినేటర్ పిట్ల స్వప్న అన్నారు. మహిళా శిశు సంక్షేమం, జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో శనివారం పట్టణకేంద్రంలోని శక్కర్‌నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బేటీ బచావో–బేటీ పడావో, మహిళ, బాలికల రక్షణ చట్టాలు, వరకట్న నిషేధం, బాల్య వివాహాల నిరోధక చట్టాలు, ఉచిత న్యాయ సహాయం అంశాలపై వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం హన్నాగ్రేస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆసియా, అన్నారు. పారాలీగల్ వలంటీర్ పద్మాసింగ్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### సీసీ డ్రెయినేజీ పనులు ప్రారంభం

నందిపేట్: మండలంలోని కుద్వాన్‌పూర్‌లో రూ. పది లక్షల వ్యయంతో చేపట్టే సీసీ డ్రైనేజీ పనులను శనివారం స్థానిక నాయకులు ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మంద మహిపాల్, బైండ్ల ప్రశాంత్, గుండు హరీశ్, తుక్కన్న, తోట మహేశ్, ధర్మన్న, చిరంజీవి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ హరిత విద్యాలయం రేటింగ్‌పై శిక్షణ

బోధన్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన స్వచ్ హరిత విద్యాలయం రేటింగ్ అంశం పై శనివారం పట్టణ కేంద్రంలో మండల స్థాయి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల హెచ్‌ఎంలతో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంఈవో నాగయ్య తెలిపారు. విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ భావన పెంపొందించేందుకు ప్రతి పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను స్వచ్ హరిత విద్యాలయం రేటింగ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. రిసోర్స్ పర్సన్ ముత్యాల నగేశ్, సీఆర్పీలు విజయ్, యూసుఫ్, రేఖ, దేవానంద్, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీడోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

పెర్కిట్: ఆర్మూర్ మండలంలో నిర్వహించే అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని శనివారం ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డికి ఎంఈవో రాజ గంగారాం ఆధ్వర్యంలో క్రీడల బాధ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆర్మూర్ పట్టణంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ నెల 10,11,12 తేదీల్లో అర్బన్ క్రీడలు, మండలంలోని చేపూర్‌లో ఈ నెల 15,16,17 తేదీల్లో రూరల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యేకు తెలిపారు. కార్యక్రమంలో క్రీడల కన్వీనర్లు లక్ష్మీ నర్సయ్య, చేతన కుమారి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు మల్లేశ్ గౌడ్, మైలారం గంగాధర్, సంగెం అశోక్, సొడ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

రెంజల్: రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు రెంజల్‌లోని పీఎంశ్రీ హైస్కూల్ నుంచి ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం, ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్, పాఠశాల పీడీ కృష్ణమూర్తి తెలిపారు. నిజామాబాద్‌లోని డీఎస్ఏ మైదానంలో జిల్లా స్థాయి పోటీలను శనివారం నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించడంతో బాలికల విభాగంలో ముగ్గురు, బాలుర విభాగంలో ముగ్గురికి రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభించిందన్నారు. ఈ నెల 12 నుంచి 14 వరకు జనగామ జిల్లాలో నిర్వహించే పోటీలకు పాఠశాల క్రీడాకారులు నందిని, గాయత్రి, నౌషిక్, కన్నయ్య, సాయికుమార్, రుషికేశ్‌లు ఎంపికయ్యారని అన్నారు. అనంతరం విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

### ఆర్థికసాయం అందజేత

మాక్లూర్: మండలంలోని మాదాపూర్‌లో తల్లితండ్రులు లేని అనాథ పిల్లలకు శనివారం ఆస్కార్ యూత్ సభ్యులు రూ. 12,500 నగదు, నిత్యావసర సరుకులను అందించారు. దాతలు పిల్లలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.